## ధ్వని

1. ప్రతి వ్యవస్థకు ఉండే స్వంత పౌన:పున్యాన్ని ------ అంటారు.
2. ఒక వస్తువుని కంపింపజేసి వదిలినపుడు అదిచేసే కంపనాలను --- అంటారు.
3. కాలంతో తగ్గిపోయే కంపన పరిమితులున్న ఆవర్తన చలనాన్ని ----- అంటారు.
4. బాహ్య ఆవర్తనా బల కంపనాల ప్రభావంతో కంపిస్తే దానిని -------- కంపనాలు అంటారు.
5. ఒకే సహజ పౌన:పున్యాలున్న రెండు వస్తువులు ఒకదాని ప్రభావంతో మరొకటి అత్యధిక డోలనా పరిమితితో కంపనాలు చేసే దృగ్విషయాన్ని -------- అంటారు.
6. అనునాదంలో నున్న రెండు వస్తువుల ------- సమానము.
7. ఒక యానకంలో జనకంనుండి దూరంగా ప్రయాణించే తరంగాలను ---- తరంగాలు అంటారు.
8. తరంగంలో ఒకే ప్రావస్థలో ఉన్న రెండు అనుక్రమ కణాల మధ్యదూరం ----- అవుతుంది.
9. అనుదైర్ఘ్య తరంగంలో --------------- శ్రేణులు ఏర్పడుతాయి.
10. తిర్యక్ తరంగాలలో ------------------ ఏర్పడుతాయి.
11. అవరోధాలనుండి పరావర్తనం చెందిన తరంగాల ప్రావస్థలో ------ లేదా -------- మార్పు ఉంటుంది.
12. ఒక తరంగం చేరవేసే శక్తి ఆ తరంగం లోని కణాల -------- మొత్తానికి సమానం.
13. సమాన పౌన:పున్యాలు మరియు కంపన పరిమితులున్న తరంగాలు ఒకే పథంలో వ్యతిరేక దిశలలో ప్రయాణించడం వలన -------- తరంగాలు ఏర్పడుతాయి.
14. స్థిర తరంగంలో అత్యధిక స్థానభ్రంశమున్న బిందువులను ------- బిందువులు అంటారు.
15. స్థిరతరంగంలో అత్యల్ప స్థానభ్రంశమున్న బిందువులను ---- బిందువులు అంటారు.
16. ఒక అస్పందన మరియు దాని ప్రక్కనేయున్న ప్రస్పందన బిందువుల మధ్యదూరం ------
17. రెండు వరుస అస్పందన లేదా ప్రస్పందన బిందువుల మద్య దూరం ------------
18. గాలిలో ధ్వని వేగము ---------
19. $v=\gamma p/\rho$లో $\gamma$ వాయువుల -------------
20. $\eta$ పౌన:పున్యము, $\lambda$ తరంగదైర్ఘ్యము వున్నపుడు ధ్వని వేగము ----------
21. అనునాద గాలి స్థంభాల ప్రయోగం ద్వారా గాలిలో ధ్వనివేగము కనుగొనుటకు సూత్రం ---------
22. స్థిరతరంగంలో ఒక అస్పందన, దాని ప్రక్కనేయున్న ప్రస్పందన బిందువుల మధ్యదేరం 10 సెం.మీ అయిన తరంగదైర్ఘ్యం-
23. స్థిర తరంగంలో రెండు ప్రస్పందన బిందువుల మధ్య దూరం 12 సెం.మీ. అయిన తరంగదైర్ఘ్యం ------
24. అనునాదం చెందే గాలిస్థంభాల ప్రయోగంలో ఒకటవ అనునాద గాలిస్థంభ పొడవు 10 సెం.మీ. ఉన్నపుడు రెండవ అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు -----
25. అనునాద గాలిస్థంభాలలో ------ తరంగాలు ఏర్పడుతాయి.
26. అనునాద గాలిస్థంభంలో నీటి ఉపరితలంపై ఎప్పుడూ ---- స్థానం ఏర్పడుతుంది.
27. అనునాద గాలిస్థంభంలో గొట్టం చివర ఎల్లప్పుడూ --------- స్థానం ఏర్పడుతుంది.
28. తరంగచలన దిశకు లంబంగా కంపించే తరంగాలు ------------ తరంగాలు.
29. ఒక యానకంలో ధ్వని ప్రసారణ ఉండాలంటే దానికి -------- మరియు ------ ఉండాలి.
30. మొదటి అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు $l_1 =$ ---------
31. రెండవ అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు $l_2 =$ ----------

### జతపరుచుము

| | | | |
|---|---|---|---|
| 1. బలాత్కృత కంపనాలు | (    ) | ఎ) | తరంగ చలన దిశకు లంబంగా అణువులు చలిస్తాయి |
| 2.ధ్వని వేగం | (    ) | బి) | $l_1 = \lambda/4$ |
| 3.అనుదైర్ఘ్య తరంగాలు | (    ) | సి) | $v = \eta\,\lambda$ |
| 4. తిర్యక్ తరంగాలు | (    ) | డి) | తరంగచలన దిశలోనే అణువులు కంపిస్తాయి |
| 5. ఒకటవ అనునాద గాలిస్థభం పొడవు | (    ) | ఇ) | బాహ్యబల ప్రభావంతో కంపించేవి |
| | | ఎఫ్) | $l_2 = 3\lambda/4$ |

జవాబులు 8వ పేజీలో